TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 72 శుక్రవారం, ఏప్రిల్ 10, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# 2021 సీన్ మళ్లీ రిపీట్

## మమత ఓటమి ఖాయం

**బంగాల్ :** ఐదేళ్ల క్రితం నందిగ్రామ్‌లో వచ్చిన ఫలితమే ఈసారి భవానీపుర్‌లోనూ పునరావృతమవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అలాగే త్వరలో జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అదే సీన్ రిపీట్ అవుతుందన్నారు. 2021లో నందిగ్రామ్‌లో బంగాల్ సీఎం మమతా బెనర్జీపై బీజేపీ నేత సువేందు అధికారి సాధించిన విజయాన్ని ఈ సందర్భంగా మోదీ ప్రస్తావించారు. బంగాల్ యువతకు టీఎంసీ ప్రభుత్వం చేసిన ద్రోహం వందేళ్లయినా సరే ఆ పార్టీ కడిగేసుకోలేదన్నారు. బంగాల్‌లోని పశ్చిమ మేధినీపుర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యాఖ్యానించారు. "బంగాల్‌లో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు సాధారణమైనవి కావు. ఈ ఎన్నికలు బంగాల్ వైభవాన్ని పునరుద్ధరించేవి. వికసిత్ బంగాల్‌కు పునాదులను బలోపేతం చేసేవి. ఆ దిశగా సాగేందుకు రాష్ట్ర ప్రజలు వేయాల్సిన మొట్టమొదటి అడుగు ఈ నిర్దాక్షిణ్య టీఎంసీ ప్రభుత్వానికి గద్దె దించడమే. దేశంలోని అనేక రాష్ట్రాలు అభివృద్ధి పథంలో పయనిస్తుండగా, టీఎంసీ ప్రభుత్వం మాత్రం బంగాల్‌ను వెనక్కి లాగుతోంది. ఈసారి బంగాల్ ప్రజలు ఎటువంటి ప్రతికూల పరిస్థితులనైనా అధిగమించాలని సంకల్పించారు. ఈ ఉత్సాహంలోనే బీజేపీ విజయం కనిపిస్తోంది. బంగాల్ యువతకు టీఎంసీ ద్రోహం చేసింది. ఇక్కడ ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు లేవు. ఒకవేళ ఉన్నా వాటిని చొరబాటుదారులకు కట్టబెట్టారు. ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను టీఎంసీ మంత్రులే దోచుకుంటున్నారు" అని మోదీ తెలిపారు.టీఎంసీని అధికారం నుంచి గద్దె దించండి : ప్రజలకు



మోదీ పిలుపుఒకప్పుడు దేశం నలుమూలల నుంచి ప్రజలు ఉపాధి కోసం హల్దియాకు వచ్చేవారని, కానీ నేడు ఇదే ప్రాంతానికి చెందిన యువత అండమాన్‌కు, ఒడిశాకు వలస వెళ్తున్నారని ప్రధాని మోదీ తెలిపారు. ఉద్యోగాల వేటలో బంగాల్ వాసులు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్తున్నారని అన్నారు. టీఎంసీ ప్రభుత్వం హయాంలో నిజంగా వృద్ధి చెందిన ఏకైక విషయం ఏమిటంటే చొరబాట్లేనని ఎద్దేవా చేశారు. నకిలీ పత్రాల తయారీకి, పశువుల అక్రమ రవాణాకు టీఎంసీ ఒక వేదికగా మారిందని ఆరోపించారు. బంగాల్‌లో అధికారంలో ఉన్న మమతా బెనర్జీ ప్రభుత్వం దుష్పరిపాలన చేస్తోందని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీని అధికారం నుంచి గద్దె దించాలని పిలుపునిచ్చారు."దేశం ప్రగతి పథంలో నడుస్తుండగా, టీఎంసీ 'నిర్మమ్ సర్కార్' (క్రూరమైన ప్రభుత్వం) బంగాల్‌ను వెనక్కి లాగుతోంది. బంగాల్‌ను విజయపథంలో చూడాలంటే టీఎంసీని అధికారం దించడం అత్యవసరం. ప్రైవేట్ రంగాన్ని నాశనం చేయడం, డబ్బు కోసం ప్రభుత్వ పదవులను దోచుకోవడం వంటి రెండు విధాలుగా టీఎంసీ బంగాల్ యువతను మోసం చేసింది. తన ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి టీఎంసీ మత ఆధారిత రిజర్వేషన్ విధానాన్ని అనుసరిస్తోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ ఈ సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరు కావడం బంగాల్‌లో మార్పునకు సూచిక. టీఎంసీ పతనానికి సంకేతం."

## రేవంత్ కంటే కేసీఆర్ పాలన బాగుంది జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**జగిత్యాల జిల్లా, ఏప్రిల్ 9:** రేవంత్ రెడ్డి పాలన కంటే కేసీఆర్ పాలన బాగుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి( సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నట్లు స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... నష్టపోయిన ప్రతి రైతును గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుందని ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతోందని విమర్శించారు. ఉద్యోగులు, నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.ప్రజలు ఆశించిన పాలన రాలేదని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రేవంత్ పాలన చూసిన తర్వాత కేసీఆర్ పాలనే బాగుందని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. జాతీయ స్థాయిలో బీజేపీ బెటర్ అని.. రాష్ట్ర స్థాయిలో కేసీఆర్ మెరుగైన నాయకుడని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కేసీఆర్ వల్లే సాధ్యమైందని గుర్తు చేశారు. జీవన్ రెడ్డి వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ఏప్రిల్ 13న జగిత్యాలలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందని సమాచారం. కేటీఆర్ ఈరోజు జగిత్యాలలో జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి పార్టీలోకి అధికారికంగా ఆహ్వానించనున్నారు. జీవన్ రెడ్డి గతంలో కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడిగా, మంత్రిగా పని చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

## ఫీజుల కోసం సర్టిఫికెట్లు ఆపడం చట్టవిరుద్ధం

### ప్రైవేట్ కాలేజీలకు తెలంగాణ హైకోర్టు ఘాటు హెచ్చరిక!

**హైదరాబాద్ :**ఫీజు బాకీలు ఉన్నాయనే సాకుతో విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను విద్యాసంస్థలు నిలిపివేయడం చట్టవిరుద్ధమని తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఖమ్మం జిల్లాకు చెందిన విద్యార్థి మురళీధర్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ జువ్వాడి శ్రీదేవి నేతృత్వంలోని సింగిల్ బెంచ్, హైదరాబాద్‌లోని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ యాజమాన్యాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. విద్యార్థికి సంబంధించిన పత్రాలను తక్షణమే తిరిగి ఇచ్చేయాలని కాలేజీని ఆదేశించింది.అసలేం జరిగింది?ఖమ్మం జిల్లాకు చెందిన మురళీధర్ హైదరాబాద్‌లోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ (మెకానికల్) విభాగంలో చేరాడు. ఆ సమయంలో తన ఎస్ఎస్‌సీ, ఇంటర్ మెమోలు, టీసీ వంటి ఒరిజినల్ పత్రాలను కాలేజీకి సమర్పించాడు. అయితే, 2025 సెప్టెంబర్‌లో కాలేజీలో జరిగిన ఒక గొడవ, తదనంతర పరిణామాల్లో ఒక సీనియర్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ కేసులో మురళీధర్‌పై కూడా కేసు నమోదు కావడంతో, అతను కేవలం 15 రోజులు మాత్రమే తరగతులకు హాజరై చదువు మానేసి తన స్వగ్రామానికి వెళ్లిపోయాడు.సర్టిఫికెట్ల కోసం కాలేజీ వేధింపులుమురళీధర్ తన ఉద్యోగ ప్రయత్నాల కోసం ఒరిజినల్ సర్టిఫికెట్లు కావాలని కాలేజీని కోరగా, యాజమాన్యం నిరాకరించింది.



మిగిలిన మూడేళ్ల కోర్సు ఫీజును పూర్తిగా చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని డిమాండ్ చేసింది. దీనిపై విద్యార్థి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా దరఖాస్తు చేసుకున్నాలేకపోవడంతో, చివరకు న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించాడు.

### హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్ దాడులు చేస్తే తీవ్ర ప్రతిస్పందన ఉంటుంది



**ఇజ్రాయెల్ :** పశ్చిమాసియాలో ఉత్కంఠకు తెరపడలేదు. ఉద్రిక్తతలూ తొలగిపోలేదు. అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం కుదరడంతో యుద్ధం తాత్కాలికంగా నిలిచిపోయినట్లు కనిపించినా, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది.: పశ్చిమాసియాలో ఉత్కంఠకు తెరపడలేదు. ఉద్రిక్తతలూ తొలగిపోలేదు. అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం కుదరడంతో యుద్ధం తాత్కాలికంగా నిలిచిపోయినట్లు కనిపించినా, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది.

## సామాన్య ప్రజల ఆస్తులకు భద్రతే లక్ష్యం

**బాపట్ల:** భూమి అనేది కేవలం ఆస్తి మాత్రమే కాదని అది జీవనాధారం, భద్రత, గౌరవమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సామాన్య ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే లక్ష్యంతోనే పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్నట్లు బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలోని సూరేపల్లి లో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికే ఇక్కడకు వచ్చినట్లు చంద్రబాబు తెలిపారు.మీ సంతోషంతో నా జన్మ ధన్యమైంది: పట్టాదారు పాస్‌పుస్తకం తమ చేతికందినప్పుడు ప్రజల్లో కలిగిన సంతోషం చూసి జన్మ ధన్యమైందని సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం ఎంత విధ్వంసం అవ్వాలో అంత అయిందని, వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకండా పోయిందని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయన్న సీఎం వాటిని ఇప్పుడు కూటని ప్రభుత్వం దారిలో పెడుతూ వస్తుందన్నారు.జూలై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు: గత ప్రభుత్వంలో నాయకులు ప్రజల భూమిపై కన్నేశారని మండిపడ్డారు. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో భూ వివాదాలకు



తెరలేపారని, పట్టా పుస్తకంపైన జగన్ ఫొటో వేసుకున్నారని గుర్తు చేశారు. ఆస్తి మీదైతే-ఫొటో ఆయనది ఉండేదని అన్నారు. గత పాలకులు చేసిన అక్రమాలు, పాపాలు ఇప్పటికీ ఇంకా వెంటాడుతున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. గత పాలకులు చేసిన పనులు చూస్తే మతిపోయిందని, నూటికి 90 శాతం రెవెన్యూ సమస్యలపైనే ఆర్జీలు వచ్చేవని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మీకు భూ హక్కు ఇచ్చే బాధ్యత తీసుకోవాలని అప్పుడే సంకల్పించినట్లు చంద్రబాబు తెలిపారు. 1.12 కోట్ల పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటానన్నారు. 16,816 గ్రామాలు రీ సర్వే చేయాలన్నారు. ఇప్పటికే 21.23 లక్షల కొత్త పాస్ పుస్తకాలు ప్రజలకు ఇచ్చామని తెలిపారు. జూలై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. 80 లక్షల పాస్ పుస్తకాలు ఇవ్వాలని చంద్రబాబు వివరించారు.

## అక్కడెందుకు చెప్పలేదు

### - పొంగులేటి తీరుపై హరీశ్ రావు ధ్వజం.

**హైదరాబాద్ :** మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పొంగులేటి పేల్చుతానన్న బాంబులు అన్నీ తుస్సుమన్నాయని ఆయన ఎద్దేవా చేశారు. తనపై, బీఆర్ఎస్ పార్టీపై మంత్రి చేసిన ఆరోపణలను తిప్పికొడుతూ హరీశ్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కంపెనీ వ్యవహారాలను ప్రస్తావిస్తూ కీలక ప్రశ్నలు సంధించారు.రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌లో జరిగిన అవినీతిని అధికారులే గుర్తించారని గతంలో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారని హరీశ్‌రావు గుర్తు చేశారు. అనుమతులు లేకుండా కంపెనీని నడుపుతున్నారని అధికారులు నోటీసులు ఇచ్చారని, మరి ఇప్పుడు ఆ విషయంపై ముఖ్యమంత్రి చెప్పింది తప్పా లేక మంత్రి పొంగులేటి చెబుతున్నది తప్పా అని నిలదీశారు. నాలుగు శాఖల అధికారులు మూడుసార్లు నోటీసులు ఇచ్చినా, అసెంబ్లీలో తన కంపెనీకి మైనింగ్ అనుమతులు లేవనే నిజాన్ని మంత్రి ఎందుకు దాచారని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తప్పుడు సమాచారం ఇస్తుంటే మంత్రిగా పొంగులేటి



ఎందుకు మౌనంగా ఉన్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. "నువ్వు పొంగులేటివి కాదు.. పొంగులూటివి" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ భూమి ప్రభుత్వానిదే అయితే, గత రెండున్నరేళ్లుగా ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేవలం పేదల ఇళ్లపైకి మాత్రమే వెళ్తున్న హైడ్రా (న్ఱ=ూ), అధికార పార్టీ మంత్రికి చెందిన అక్రమ నిర్మాణాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు.

ప్రభుత్వ భూములను కాపాడటంలో హైడ్రా ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. పేదల జోలికి వెళ్లేటప్పుడు ఉన్న నిబంధనలు మంత్రుల విషయంలో ఎందుకు వర్తించడం లేదని ఆయన విమర్శించారు.

### అసోం, కేరళ, పుదుచ్చేరిలో ప్రశాంతంగా

## ఎన్నికలు

**అసోం:** అసోం, కేరళ, పుదుచ్చేరి శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మూడు ప్రాంతాల్లోనూ ఈసారి భారీ సంఖ్యలో ఓటర్లు తరలివచ్చినట్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఈసీ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో చెదురుమొదురు ఘటనలు మినహా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పూర్తయ్యాయి. ముఖ్యమంత్రులతో పాటు పలువురు ప్రముఖులు వేర్వేరు చోట్ల ఓటు వేశారు.ప్రశాంతంగా ముగిసిన కేరళ అసెంబ్లీ ఎన్నికలుకేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ బూత్‌లకు భారీగా తరలిరాగా, ముగిసే సమయానికి క్యూ లైన్లలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం ఇచ్చారు. సాయంత్రం 5 గంటల వరకు 75.01శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి కోయ్‌కోడ్‌లో అత్యధికంగా 77శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. గత ఎన్నికల్లో రాష్ట్రంలో 74.06శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి స్వల్పంగా పెరిగిందని వివరించింది. కేరళలో 140 అసెంబ్లీ స్థానాలు ఉండగా, 883 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ముఖ్యమంత్రి పినరయి విజయన్ కన్నూర్‌లో ఓటు హక్కు



వినియోగించుకున్నారు. గురువాయూర్ దేవస్థానం పాఠశాలలో కేంద్ర మంత్రి సురేశ్? గోపీ ఓటు వేశారు. ఎర్నాకులంలోని కేసరి ప్రభుత్వ కళాశాలలో ప్రధాన ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అభ్యర్థి వీడీ సతీషన్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నెమామ్ స్థానం అభ్యర్థి రాజీవ్ చంద్రశేఖరన్ తిరువనంతపురంలో ఓటు వేశారు. తిరువనంతపురంలోనే సినీ నటుడు మోహన్ లాల్ ఓటు వేశారు. నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఎర్నాకులంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేరళలో మొత్తం 2.71 కోట్ల మంది ఓటర్ల కోసం 30 వేల 495 పోలింగ్ కేంద్రాలను ఈసీ అధికారులు ఏర్పాటు చేశారు. సుమారు 1.46 లక్షల మంది అధికారులు, 76 వేల మంది పోలీసులు, కేంద్ర బలగాలు విధులు నిర్వర్తించారు.

### మట్నక్కజొన్న కొనుగోలు

## కేంద్రం ప్రారంభం



మహబూబాబాద్: జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనాలపై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు గార్ల మండలం సీతంపేటలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు దోపిడీకి గురవుతున్నారని బుధవారం నాడు ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో కథనాలు ప్రసారం అయ్యాయి.విషయం కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో కొనుగోలు కేంద్రాలపై ఫోకస్ పెట్టారు. ఈ మేరకు మంత్రి సీతక్క రంగంలోకి దిగారు. (గురువారం) మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం సీతంపేటలో సీతక్క పర్యటించారు. అనంతరం స్థానిక రైతులతో మాట్లాడారు. వారి కోరిక మేరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మొక్కజొన్నలు ప్రైవేట్ దళారీలకు విక్రయించి మోసపోవద్దని ఈ సందర్భంగా రైతులకు మంత్రి సీతక్క వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం క్వింటాకు రూ.2,400 గిట్టుబాటు ధర కల్పించిందని తెలిపారు. మొక్కజొన్న రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బూర్గంపహాడ్ మండల కేంద్రంలో రేగా కాంతారావు జన్మదిన వేడుకలు



**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**
9-4-2026 గురువారం నాడు బూర్గంపాడు మండల కేంద్రంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ సభ్యులు రేగా కాంతారావు జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కే.వి. రమణ మాట్లాడుతూ అన్ని రంగాలలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని ఆరు గ్యారంటీల అమలులో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని కెసిఆర్ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందా అని తెలంగాణ రాష్ట్ర ప్రజలు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారని తెలియజేశారు.పినపాక నియోజకవర్గము మరియు జిల్లా లో ఉన్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమై తద్వారా అభివృద్ధి దశలో ముందుకు వెళ్లాలంటే బిఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచి జన్మదిన వేడుకను పండుగ లా జరి పారు.ఈ కార్యక్రమంలో కె.వి.రమణ, ఇసంపల్లి వెంకటేశ్వర్లు వార్డు సభ్యులు తోకల శ్రీనివాసరావు,ఎండి ఘని,మేక పున్నం, కొప్పుల రాఘవులు, పిట్టల వెంకటేశ్వర్లు, తోకలు సతీషు , దుర్గం సాయి,తోకల సాయి పాల్గొన్నారు.

# విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి.

**పి ఈ టి బి గోపాలం.**




**మన మహతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర క్రీడ పాఠశాలలలో 4వ తరగతిలో ప్రవేశం పొందుటకు, ప్రస్తుతము 3 వ, తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న, మక్తల్ మండలంలోని16 మంది బాల బాలికలకు, మక్తల్ మున్సిపాలిటీ ప్రక్కనగల ప్రాథమిక పాఠశాల (జిపి) లో , క్రీడా పాఠశాలకు సంబంధించిన తొమ్మిది క్రీడ అంశాలలో జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, విశ్రాంత పి ఈ టి బి.గోపాలం 20 రోజులపాటు మెరుగైన శిక్షణ ఇవ్వడము మూలంగా , ఈనెల 31న నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లాస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలో, క్రీడా నైపుణ్యతను ,క్రీడా ప్రతిభ చాటి, రాష్ట్రస్థాయి ఎంపికలకు ఎంపికైన మక్తల్ నుండి 8 మంది బాల బాలికలు:-కే. సాయి మహన్విత ,వి.శ్రేష్ట,టి. వసుధ, డి .సాయి దీక్షిత్ , కే. మాహన్స , కె. ఆకాష్, ఓంకార్, వి. హన్విక్ ఎంపికయ్యారని కోచ్ బి. గోపాలం తెలిపారు. ఎంపికైన బాలబాలికలను ఈ నెల 9న పాఠశాలలో మక్తల్ తాసిల్దార్ సతీష్ కుమార్, కోచ్ బి. గోపాలం, తాన్ సింగ్ ఘనంగా సన్మానించి అభినందించారు. తాసిల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ రిటైర్మెంట్ తర్వాత కూడా విద్యార్థులకు క్రీడలలో ఉచితంగా శిక్షణ ఇస్తూ, రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు పంపడం గొప్ప విశేషమని, క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని గోపాలమును అభినందించారు. బి గోపాల మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన బాలబాలికలకు ఈ నెల 15 నుండి9 క్రీడాంశాలలో మెరుగైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, వీరు ఈనెల 30, మే 1 న హైదరాబాదులో జరుగు రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అశోక్, ఉపాధ్యాయులు బి. దీప, టి. శ్వేత, తల్లిదండ్రులు శ్రీదేవి, అంజప్ప, నగేష్ ,కృష్ణమూర్తి, లక్ష్మీ, మోనేశాచారి, పాల్గొన్నారు.

# మినీ ట్యాంక్ బండ్ పై అమరవీరుల స్తూపం తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్ఠించాలి

**- మంత్రి వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందించిన వార్డ్ కౌన్సిలర్ అల్కురి పావని**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**మక్తల్ నియోజకవర్గం లోని మినీ ట్యాంక్ బండ్ వద్ద తెలంగాణ అమరవీరుల స్తూపంతోపాటు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని కోరుతూ.. రాష్ట్ర పాడి పశుసంవర్ధక మత్స్య డైరీ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి 16వ వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని గురువారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అల్కురి పావని మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల స్మారకంగా స్థూపంను మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సైతం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, కోఆప్షన్ సభ్యులు వల్లంపల్లి లక్ష్మణ్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ. రవికుమార్, రంజాన్ రాజా, బాసిద్దీన్ ఉమర్, మహమ్మద్, వలియోద్దీన్, అక్కల రాకేష్ ,అనంపల్లి రమేష్, వల్లంపల్లి ప్రవీణ్ కుమార్, అమ్రేష్ ,కడేచూర్ రాజేష్, దామరగిద్ద రాము, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

**- కుట్టు మిషన్ ల పంపిణీ, బ్యూటీషియన్ కోర్సుల ద్వారా మహిళల జీవనోపాధి మెరుగు పడుతుంది. టీజీఐఐసి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి.**





**సంగారెడ్డి, ఏప్రిల్ 09,మన మహతి న్యూస్ :**
సంగారెడ్డి జిల్లాలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ , జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో -- బేటి పడావో (దీదీదీూ) పథకం కింద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 50 మంది లబ్ధిదారులకు కుట్టు యంత్రాలను పంపిణీ చేయగా, మరో 25 మంది లబ్ధిదారులకు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడింది.ప్రత్యేకంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలు, ఒంటరి మహిళలు, వితంతువులు, చదువు మధ్యలో మానేసిన వారు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా నిలిచింది.

ఈ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా బాలసదనంలో టీజీఐసీసీ చైర్‌పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి మరియు జిల్లా కలెక్టర్ శ్రీ ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా మొక్కల నాటకం కూడా నిర్వహించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి టీజీఐసీసీ చైర్‌పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, మహిళల ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం లక్ష్యమని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ శ్రీ ప్రావీణ్య గారు మాట్లాడుతూ, బేటి బచావో -- బేటి పడావో పథకం ద్వారా కుట్టు యంత్రాల పంపిణీ మరియు బ్యూటీషియన్ శిక్షణల ద్వారా మహిళల జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, సీడీపీఓ చంద్రకళ,ఎఎజూశీ రత్నం, చిల్డ్రన్ సూపరింటెండెంట్ విజయ, కౌన్సిలర్లు రమేష్, అశ్విన్, నాయకులు శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్. మండల కేంద్రంలో. హెచ్చరిక బోర్డులపై పోస్టర్లు

**మన మహతి న్యూస్. ప్రతినిధి నారాయణపేట. జిల్లా** మక్తల్ నియోజకవర్గం. ప్రధాన రహదారిపై ఉన్న ప్రమాద హెచ్చరిక బోర్డులు వాల్పోస్టర్ల మయంగా మారాయి. నిబంధనలకు విరుద్ధంగా వివిధ సంస్థలు, వ్యక్తులు తమ ప్రచార పోస్టర్లను బోర్డులపై అతికించడంతో అసలు హెచ్చరికలు కనిపించకుండా పోతున్నాయి. అధికారులు తక్షణమే స్పందించి బోర్డులపై ఉన్న పోస్టర్లను తొలగించి, అతికించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




# భద్రాచలం మ్యూజియం అభివృద్ధి పనుల పరిశీలనకు వచ్చిన -- ఆంధ్రప్రదేశ్ గిరిజన శాఖ ఇంజనీర్లకు భద్రాచలం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యములో సన్మానం

**మన మహతి న్యూస్ భద్రాచలం**
భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ఆధ్వర్యంలో మ్యూజియం వద్ద చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించేందుకు, చింతూరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి ఆదేశాల మేరకు చింతూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళి, సహాయ ఇంజనీర్ తరుణ్ భద్రాచలం మ్యూజియం సందర్శన . ఈ సందర్భంగా మ్యూజియం ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఉప ఇంజనీర్ హరీష్, ఏఈ శ్రీనివాస్ వారికి వివరించారుఅనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఇంజనీర్లకు తెలంగాణ ఇంజనీర్ల బృందం ఘన సన్మానం నిర్వహించింది. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ మాట్లాడుతూ, ప్రాజెక్ట్ అధికారి రాహుల్ నాయకత్వంలో మ్యూజియం అభివృద్ధి పనులు, భద్రగిరిమార్ట్ అవసరం, అలాగే విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ గిరిజన అభివృద్ధికి



తీసుకుంటున్న చర్యలను వివరస్తూ సేవల పట్ల జూశీ రాహుల్ గారికి కృతజ్ఞతలు తెలిపారు .


# గ్రామల అభివృద్ధికి కృషి చేస్తాం.ఎంపీ. డీకే అరుణమ్మ.

**ఊట్కూర్** మండల పరిధిలోని పెద్ద జట్రం గ్రామంలో ఎంపీ డీకే అరుణ పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు ఆమెకు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు, ఐమాక్స్ లైట్లను ఆమె ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. పీహెచ్సీ, అంగన్వాడీ, కమ్యూనికేషన్ రోడ్లను నిర్మిస్తామన్నారు.



# నేడే కేఎస్ పీపీ నాలుగో స్నాతకోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరు కానున్న నీతి ఆయోగ్ పూర్వ సీఈఓ అమితాబ్ కాంత్.**



KAUTILYA SCHOOL OF PUBLIC POLICY

**సంగారెడ్డి, ఏప్రిల్ 09,మన మహతి న్యూస్** :గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) 2026 బ్యాచ్ విద్యార్థుల కోసం నాలుగో పట్టభద్రుల దినోత్సవాన్ని శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహించనున్నారు. ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలువనున్న ఈ కార్యక్రమంలో 35 మంది పట్టభద్రులు ప్రజా విధానం, పరిపాలనా రంగంలోకి అడుగుపెడుతున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నీతి ఆయోగ్ మాజీ ముఖ్యకార్యనిర్వహణాధికారి, భారతదేశపు జీ-20 షెర్పా అయిన అమితాబ్ కాంత్ విచ్చేస్తున్నారు. విశిష్ట సంస్కర్త, మేధో నాయకుడైన ఆయన, భారతదేశపు జీ-20 అధ్యక్షత సమయంలో కీలక పాత్ర పోషించి, చారిత్రాత్మకమైన న్యూఢిల్లీ నాయకుల ప్రకటనకు తోడ్పడ్డారు.ప్రజా సేవలో విశిష్టమైన వృత్తి జీవితం గడిపిన అమితాబ్ కాంత్, స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, వ్యాపార సౌలభ్య సంస్కరణల వంటి పరివర్తనాత్మక కార్యక్రమాలకు నాయకత్వం వహించి, భారతదేశ ఆర్థిక, పాలనా స్వరూపాన్ని గణనీయంగా తీర్చిదిద్దారు.ఈ కార్యక్రమంలో పట్టభద్రులైన విద్యార్థుల బృందం యొక్క విజయాలను వేడుకగా జరుపుకోవడంతో పాటు, సమ్మిళిత వృద్ధికి, దేశ నిర్మాణానికి అంకితమైన భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడంలో కేఎస్ పీపీ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించనున్నారు.

# మణుగూరులో వ్యవసాయ అధికారి కొమరం లక్ష్మణరావుకు ఘన సన్మానం

**మన మహతి న్యూస్ మణుగూరు**

లయన్స్ క్లబ్ మణుగూరు మరియు రైతుల ఆధ్వర్యంలో ఇటీవల గౌరవ డాక్టరేట్ అందుకున్న మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావుకు మణుగూరులోని డివి ఫంక్షన్ హాల్‌లో ఘన సన్మానం నిర్వహించారు.

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ మణుగూరు అధ్యక్షుడు డాక్టర్ షేక్ మీరా హుస్సేన్, రైతు మరియు జిల్లా చైర్పర్సన్ కముజు చంద్రమోహన్ మాట్లాడుతూ, కొమరం లక్ష్మణరావు వృత్తిలో విశిష్ట సేవలు అందించడంతో పాటు సామాజిక సేవలోనూ ముందుండి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ రావడం ఆనందకరమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు చేసి ఇంకా ఎన్నో పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కముజు చంద్రమోహన్, దొబ్బల వెంకటప్పయ్య, కుడితిపూడి కోటేశ్వరరావు, కుడితిపూడి వెంకటేశ్వరరావు, బొజ్జ త్రిమూర్తులు, మొత్తం శెట్టి నాగేశ్వరరావు, గాజుల రమేష్ కుమార్, గాజుల పూర్ణచంద్రరావు, డాక్టర్ దుశ్శా సమ్మయ్య, డాక్టర్ శశిధర్, దుగ్గి



సతీష్, ఆడ బాల నాగేశ్వరరావు, దోసపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో చిన్న వ్యాపారుల రక్షణకు ఆదేశాలు.



**సంగారెడ్డి, ఏప్రిల్ 09,మన మహతి న్యూస్** :పట్టణంలో రోడ్డు పక్కన జీవనోపాధి సాగిస్తున్న చిన్న వ్యాపారుల పట్ల మానవత్వంతో వ్యవహరించాలని సంగారెడ్డి మున్సిపల్ అధికారులకు, పోలీస్ శాఖకు ప్రత్యేక సూచనలు జారీ అయ్యాయి. పట్టణ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ మరియు పోలీస్ అధికారులకు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం---రోడ్ల పక్కన డబ్బాలు, పండ్ల బండ్లు, తోపుడు బండ్లు, పాన్ డబ్బాలు, పానీపూరి బండ్లు, ఫాస్ట్ ఫుడ్ స్టాళ్లు, పూల బండ్లు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న పేదలపై అనవసర చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా, వారి డబ్బాలు తొలగించడం, ఇబ్బంది పెట్టడం వంటి చర్యలను నివారించాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే వారిని సంప్రదించాలని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో కూడా ముందుగా సంబంధిత అధికారి దృష్టికి తీసుకువచ్చి, అనంతరం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నిర్ణయం పేదల జీవనోపాధిని కాపాడేందుకు, వారిపై ఒత్తిడి తగ్గించేందుకు తీసుకున్నదిగా అధికారులు తెలిపారు. పట్టణంలో చిన్న వ్యాపారులకు ఇది ఊరటనిచ్చే నిర్ణయంగా స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# తంగిళ్ళ బీడులో గుడ్డి అక్రమ పునర్ నిర్మాణం పై చర్యలేవి? తక్షణమే ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ వారు స్పందించాలి

**ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన భూమిని కబ్జా చేస్తున్న నాయకులు!**

**ఈ కట్టడంపై ప్రభుత్వ అధికారులు సరైన రీజన్ చూపించి!**

**అక్కడ కట్టడాలు జరపాలి - లేకుంటే ఆ బాధ్యత అధికారులే వహించాల్సి ఉంటుంది!**

**తిరువూరులో ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నారు అంటున్న పాలకులు!**

**దీన్ని ఏమంటారు నాయకులు సమాధానం చెప్పాలి!**

**మీరు చేస్తే సంసారం ఎదుటివారు చేస్తే వ్యభిచారమా?**

**ఈ అక్రమ కట్టడంపై శాసనసభ్యులు తక్షణమే స్పందించాలి!**



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు టౌన్ న్యూస్:ఏప్రిల్.9**



తిరువూరు నగర పంచాయతీ తంగేళ్ల బీడులో గత ప్రభుత్వాలు ఆ ఏరియా లో ఉంటున్నప్రజల వారి భవిష్యత్తు వారి పిల్లల భవిష్యత్తు కోసం ఒక స్థలాన్ని కేటాయిస్తే ఆ స్థలములో ఆ ఏరియా లో ఉంటున్న ప్రజలకు ఆ ప్రజల పిల్లలకు కావలసిన కట్టడాలు లేకుండా అక్రమంగా ఒక గుడి కట్టడాలు నిర్వహిస్తూ ఉంటే ఆ అక్రమ కట్టడాలపై రెవెన్యూ,నగర పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేస్తే నేటి కి కూడా స్పందించకుండా చోద్యం చూస్తున్న అధికారులు. ఈ కూటమి ప్రభుత్వంలో తిరువూరులో ఉన్నటువంటి పాలకులు ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నారు అని రోడ్డు ఎక్కి ధర్నాలు చేస్తూ ఉన్నారు.

ఇది తంగిళ్ళ బీడు ప్రజలకు ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన భూమి ఆ భూమిని మీ కూటమి నాయకులు కబ్జా చేసి అక్రమ గుడులు కడుతూ ఉంటే మీ కండ్లకు కనిపించడం లేదా అని ప్రతిపక్ష.ప్రజాపక్ష.సామాజిక వేత. మెహర్ బాబా ఈ పాలకులను ప్రశ్నించారు. మీరు చేస్తే సంసారం ఎదుటివారు చేస్తే వ్యభిచారం అన్నట్లుగా మీ పాలన మీ తీరు తిరువూరులో ఉందని మెహర్ బాబా వ్యాఖ్యానించారు. తక్షణమే ఈ కట్టడంపై ఉన్నత స్పందించి చర్యలు తీసుకోవాలని మెహబాబా కోరారు.

# కోటి 50 లక్షలతో. బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రివర్యులు వాకిటి శ్రీహరి



**మన మహతి. న్యూస్.ప్రతినిధి నారాయణపేట జిల్లా.**భూత్పూర్ నుండి కొత్తపల్లి గ్రామానికి కోటి యాభై లక్షలతో నిర్మించతలపెట్టిన బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపన చేశారు. రేపటి నుండే బ్రిడ్జి పనులు ప్రారంభం అవుతున్నాయని తెలిపారు. అతి త్వరలో వంతెన ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు.నమ్మకం తో నన్ను గెలిపించుకున్న ఈ ఊరి కోసం చాలా శ్రద్ధ తీసుకున్నానని తెలిపారు. భూత్పూర్ ను ముంపు గ్రామంగా ప్రకటించడానికి చాలా కష్టపడ్డానని తెలిపారు. ముంపు గ్రామంగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. త్వరలో నేరేడుగామ్, భూత్పూర్ గ్రామాలను తరలించి ఆయా గ్రామాల ప్రజలు సంతోషంగా జీవించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ గ్రామ సర్పంచ్ సంగీత , మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రహస్య పశువుల సంత వేలం పాట నిర్వహణపై - నిలదీసి (ప్రశ్నించిన)సామాజిక వేత - మెహర్ బాబా

**నేటి కి కూడా సరైన వివరణ ఇవ్వకపోవడం!**

**వెనుక ఉన్న కారణాలు ఏమిటో?తెలపాలి!**

**పేరుకు మాత్రం తిరువూరు పశువుల సంత!**

**దానిలో పాట దారులు సగం తెలంగాణ వాస్తవ్యులు!**



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు టౌన్ న్యూస్,ఏప్రిల్.9**

తిరువూరు నగర పంచాయతీలో పశువుల సంత విషయంపై అవినీతి. అక్రమాలు జరిగినట్లుగా పట్టణ ప్రజల ఆరోపణలు.

పశువుల సంత వేలంపాటపై గత కొన్ని రోజుల క్రితం నగర పంచాయతీ కమిషనర్ను నిలదీసి ప్రశ్నించిన ప్రతిపక్ష,ప్రజాపక్ష, సామాజికవేత్త,మెహర్ బాబా ఆ సమయంలో పొంతన లేని సమాధానాలు చెప్పిన మునిసిపల్ కమిషనర్ వారికి సహకరిస్తున్న తోటి అధికారులు. ప్రభుత్వ కార్యాలయాల్లో నోటీసులు జారీ చేశామని కూరగాయల మార్కెట్ వద్ద గోడకు పోస్టర్లు వేసామని మాటలు చెబుతున్నా నగర పంచాయతీ అధికారులు. ఈ సందర్భంగా సామాజిక వేత్త మెహర్ బాబా ప్రశ్నించిన తత్వం పశువుల సంత,కూరగాయల మార్కెట్ వేరువేరుగా వేలం పాటలు నిర్వహించాలని అదేవిధంగా రహస్యంగా నిర్వహించి న పాటను రద్దుచేసి పబ్లిక్ గా కొద్ది రోజులు కాన్వర్సింగ్ చేసి అనంతరం పాఠం నిర్వహించాలని మెహర్ బాబా వివరణ కోరారు. మీ ఇష్టం వచ్చిన పత్రికల్లో యాడ్ ఇవ్వటం కాదని.నగర పంచాయతీ పశువుల సంతంటే తిరువూరు పట్టణంలో మాత్రమే జరిగేది కాదని ఈ సంతకు తెలుగు రెండు రాష్ట్రాల నుంచి రాష్ట్రాల వ్యాప్తంగా సంత జరుగుతుందని ఈ సంతను తిరువూరు ప్రభుత్వ కార్యాలయంలో నోటీసులు జారీ చేసి మీ కావలసిన అధికారుల మధ్య మంతనాలు జరగటం కాదని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలతో జరుగుతున్న. ఈ సంత వ్యాపారం కనీసం తిరువూరు నియోజవర్గ పరిధిలో ఉన్న కొంతమంది వ్యాపారవేత్తలకు అదేవిధంగా సామాజిక వేతలకు అదే విధంగా జర్నలిస్టు మిత్రులకు తెలపవలసిన అవసరం ఎంతైనా ఉందని కానీ అలా కాకుండా రహస్య మంత్రాలతో జరిగినటువంటి ఈ సంత వేలంపాటపై తక్షణమే ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ వారు చర్యలు తీసుకొని మరల పునర్ వేలం పాట జరపాలని. అదేవిధంగా సమాజం కోసం సామాజిక వేత్తగా,ప్రజా సమస్యలను జర్నలిస్టుగా ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు చారవేస్తు పనిచేస్తున్న నాకు సంతల్లో అవినీతి.అక్రమాలు జరగకుండా ప్రభుత్వ విధివితనాలతో ఆ సంతను నిర్వహిస్తాను ఆ సంస్థను ఎవరైతే ఎంతకైతే పాడారో అదే పాట డబ్బులు నేనే కడతాను నాకు ఇవ్వగలరా అని ప్రశ్నించిన సామాజికవేత్త మెహర్ బాబా ఈ ప్రశ్నలపై నేటి కూడా సరైన సమాధానాలు చెప్పని నగర పంచాయతీ అధికారుల పైవంత్ అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని.ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజికవేత్త,మెహర్ బాబా ప్రకటన ద్వారా పై ఉన్నత అధికారులను కోరారు.

# సమస్య మీది పరిష్కారం నాది



**పాల్వంచ :** అంటూ పాల్వంచ పట్టణం 38వ డివిజన్ లో కార్పొరేటర్ బత్తుల మధుచంద్ ముందుకు దూసుకుపోతున్నారు మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ: కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ పట్టణం 38 వ డివిజన్ లో వాట్సాప్ గ్రూపు ని క్రియేట్ చేసి కార్పొరేటర్ బత్తుల మధుచంద్ పాల్వంచ పట్టణం 38వ డివిజన్ ప్రజలు వాట్సప్ వేదికగా పెట్టే సమస్యలను తక్షణమే పరిష్కరిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. బత్తుల మధుచంద్ తెలంగాణలోని పాల్వంచ 38వ డివిజన్ కార్పొరేటర్‌గా ప్రజల సేవలో నిమగ్న మై వాట్సాప్ గ్రూప్‌లు,చాట్ వేదికల ద్వారా పౌరుల సమస్యలు నీటి సరఫరా,రోడ్లు,విద్యుత్ లైట్లు డ్రైనేజ్ వంటివి తెలుసుకుని వెంటనే అధికారులతో సంప్రదించి తనదైన శైలిలో పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. కార్పొరేటర్ బత్తుల మధుచంద్ సమస్య మీది,పరిష్కారం నాది అనే మంత్రంతో పాల్వంచ 38వ డివిజన్ ప్రజలను సమస్యల నుంచి విముక్తి చేస్తూ అభివృద్ధి మార్గాన నడిపిస్తున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మధుచంద్ ను పలువురు డివిజన్ ప్రజలు అభినందిస్తున్నారు. ప్రతి ఒక్క కార్పొరేటర్ ఈరకంగా ఉంటే పాల్వంచ పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతుంది అనే ఆశాభావాన్ని పట్టణ ప్రజలు వ్యక్తపరుస్తున్నారు.

# శేరిలింగంపల్లి అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం

**శేర్లింగంపల్లి మన మహాతి న్యూస్ ఏప్రిల్ 9:**

మసీద్ బండ బీజేపీ కార్యాలయంలో బూత్ కమిటీలు పూర్తి, పార్టీ బలోపేతం చేసేందుకు చేపట్టవలసిన కార్యక్రమాలపై నిర్వహించిన భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం లో జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజిత్ ,రవీందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నరేష్ మరియు ఇతర నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి , శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండున్నరేళ్లు సమయం ఇచ్చాం, ఏమైనా చేస్తారేమోనని, ఇప్పటికీ ఇంకా అవే మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూనే ఉన్నారు.

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, దీని కోసం మన నియోజకవర్గంలోని ప్రతి బూత్ లో బూత్ కమిటీలు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు, అలాగే బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీల సభ్యులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు, మనం ప్రజలకు చేరువగా ఉంటే ప్రజల మద్దతు మనకు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు, కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతాలను వివరించి వీలైనంత



ఎక్కువ మందిని పార్టీ లోకి ఆహ్వానించాలని కోరారు. నాయకులు ,కార్యకర్తలందరూ పార్టీ బలపేతానికి కృషి చేయాలన్నారు. అలాగే అంబేద్కర్ జయంతి వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి బూత్ లో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి,అశోక్ కురుమ,రవీందర్ రావు, బుచ్చిరెడ్డి,వసంత్ యాదవ్, కేశవరావు , రామరాజు రాధాకృష్ణ యాదవ్ ,అనిల్ గౌడ్, మాణిక్ రావు, కృష్ణశీ రాజు,రాజేష్ గౌడ్, పద్మ, సింధు రెడ్డి,బిందు ,విజయలక్ష్మి,దుర్గాప్రసాద్, మొదలగువారు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ కృపావరం పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన

- **జై భీమ్ సేవా దళం(భారత్) మహిళా-అధ్యక్షురాలు భ్రమరాంబ!**
- **తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు-రామకోటమ్మ!**
- **ప్రతిపక్ష - ప్రజాపక్ష - సామాజికవేత్త - మెహర్ బాబా!**



**మన మహతి**

**ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు టౌన్ న్యూస్,ఏప్రిల్.9** తిరువూరు పట్టణంలో అంగనవాడి టీచర్ గా పని చేస్తూ గత కొంతకాలము నుండి పెరాల్సిస్ తో బాధపడుతున్న గొల్లమందల కృపావరం బుధవారం రాత్రి 8.గంటల సమయంలో ప్రభువు నందు తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా ఆమె పార్దివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపిన సామాజిక వేతలు. రామకోటమ్మ,భ్రమరాంబ,మెహర్ బాబా,

## మండుటెండలో సూర్యుడిలా... రాత్రిలో చంద్రుడిలా...విధి నిర్వహణలో ఈ ఈ మధుకర్

- పగలు-రాత్రి తేడా లేకుండా అభివృద్ధి పర్యవేక్షణలో మధుకర్
- సేవలో సూర్యుడు... బాధ్యతలో చంద్రుడు... మధుకర్ ప్రత్యేకత



**మన మహతి న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏన్కూర్ మరియు పినపాక మండలాల్లో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. మధుకర్ పరిశీలించారు. నిర్మాణ పనుల నాణ్యత, పురోగతి, అవసరమైన సదుపాయాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పనులు వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా అమలు చేయాలని ఆదేశించారు.
రాత్రి పగలు అనే తేడా లేకుండా మండుటెండను సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణలో నిమగ్నమై, ప్రతి సివిల్ పనిని పారదర్శకంగా, నాణ్యత ప్రమాణాలతో నిర్వహించాలని అధికారులకు మార్గనిర్దేశం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు ఐటిడిఎ భద్రాచలం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. మధుకర్. అభివృద్ధి పనుల్లో నిబద్ధత, బాధ్యతతో ముందుకు సాగుతూ ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నారు.

## ఇంటి వద్దనే ఎఫ్ఐఆర్ నమోదు జిల్లా ఎస్పీ వినీత్ ఐపీఎస్.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**పోలీస్ సేవలను ప్రజలకు మరింత సులభతరం చేసేందుకు బాధితుల ఇంటి వద్దనే ఎస్ఐఆర్ నమోదు చేసే ప్రక్రియను ప్రారంభించినట్లు నారాయణపేట ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. లైంగిక నేరాలు, దొంగతనాలు, ఆస్తి వివాదాలు, పోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, బాల్య వివాహాల వంటి కేసుల్లో పోలీసులు స్వయంగా బాధితుల నివాసాలకు వెళ్లి విచారణ జరుపుతారని పేర్కొన్నారు. అనంతరం అక్కడే ఫైర్ నమోదు చేస్తారన్నారు.

## నూతన మున్సిపల్ ప్రాంతాలకు ఇంటి అద్దె

- (హెచ్ ఆర్ ఎ) పెంపు కోసం టిఎస్ యుటిఎఫ్ వినతి



**మన మహతి న్యూస్ హైద్రాబాద్**
నూతనంగా అప్గ్రేడ్ అయిన మున్సిపల్ కార్పొరేషన్లకు మరియు వాటి శివారు 8 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలకు 17% హౌస్ రెంట్ అలవెన్స్ (ఎ=ూా), అలాగే నూతన మునిసిపాలిటీలకు మరియు వాటి శివారు 8 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలకు 13% ఎ=ూా మంజూరు చేయాలని కోరుతూ టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు వినతి పత్రం సమర్పించారు.
ఈ మేరకు పీఆర్సీ కమిషన్ చైర్మన్ శివశంకర్‌ను కలిసి రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, ప్రధాన కార్యదర్శి ఎ. వెంకట్, కోశాధికారి టి. లక్ష్మారెడ్డి తమ అభ్యర్థనను తెలియజేశారు.
తదుపరి, ఇదే అంశంపై జి.ఓ. 53 ప్రకారం అర్హత గల నగరాలు మరియు పట్టణాలకు తక్షణమే హెచ్ ఆర్ ఎ అమలు చేయాలని కోరుతూ సచివాలయంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో కూడా వినతి పత్రాన్ని అందజేశారు.

## ప్రజా సమస్యలపై సిపిఐ రాజీలేని పోరాటాలు




**మండల కార్యదర్శి అబ్రహం** మన మహతి న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా. ప్రజా సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని ఆ పార్టీ ఈనెల ఒక్కడి నుండి పదవ తేదీ వరకు గడపగడపకు సిపిఐ అనే కార్యక్రమాన్ని గురువారం అమరచింత మండలంలోని కొంకనువానిపల్లి గ్రామంలో చేపట్టినట్లు ఆయన తెలిపారు గడపగడపకు సిపిఐ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి వెళ్లి విరాళాలు సేకరించినట్లు ఆయన పేర్కొన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అసంఘటిత కార్మికులు నిరుద్యోగులు వ్యవసాయ కార్మికులు చేనేత కార్మికులు బీడీ కార్మికులు రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై 100 సంవత్సరాలుగా అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న ప్రజా వ్యతిరేక పరిపాలనపై భారత కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమాలను నిర్మించింది అన్నారు. ప్రస్తుతం కేంద్రంలో నరేంద్ర మోడీ లేబర్ కొడ్లను తెచ్చి కార్మికుల ఆగ్రహానికి గురి అయ్యారని అన్నారు. ప్రజల జీవించే హక్కును హరిస్తున్న బిజెపి ప్రభుత్వానికి త్వరలో ప్రజలు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ వెంకటేష్ అంజి రాజు రామ్ రెడ్డి పాల్గొన్నారు

## ఇల్లందు మాంటిసోరి పాఠశాల ఇరువైపులా ప్రవేశ మార్గాన్ని రేకులతో దిగ్బంధనం చేసిన ఎగ్జిబిషన్ నిర్వాహకులు

- ఇబ్బందులకు గురైన విద్యార్థులు,తల్లిదండ్రులు
- ఎగ్జిబిషన్ నిర్వహించడానికి లీజుకు తీసుకున్నామన్న ఎగ్జిబిషన్ నిర్వాహకులు






**ఇల్లందు న్యూస్ :-** ఇల్లందు పట్టణ కేంద్రంలోని ప్రముఖ ఇంగ్లీష్ మీడియం మాంటిసోరి పాఠశాల ప్రవేశ మార్గాన్ని ఇరువైపుల రేకులతో మూసివేసి దిగ్బంధనం చేయడంతో విద్యార్థులను తీసుకెళ్లే తల్లిదండ్రులు, ఆటో వాహనముల డ్రైవర్లు పలు ఇబ్బందులకు గురైనారు. విషయము ఏమిటని అక్షర కలం దినపత్రిక ప్రతినిధి వివరాలు తెలుసుకోగా ఇల్లందు పట్టణ కేంద్రంలోని కళాంజలి థియేటర్, మేఘన డ్రింకింగ్ వాటర్, గ్యాస్ గోదాం పక్కన గల సుమారు ఒక ఎకరం స్థలం ఆవల నిర్మించిన మాంటిసోరి పాఠశాల విద్యార్థులు అనేక సంవత్సరాలుగా ప్రధాన రహదారి కి ఈ మార్గం గుండానే వేలాది మంది విద్యార్థులు వెళుతూ వస్తూ వుంటారు. ఈ నేపథ్యంలో గురువారం మాంటిసోరి పాఠశాల ప్రధాన ప్రవేశ మార్గం ఎదురుగా వెనుకకు వెళ్లే మరొక ప్రవేశం మార్గాన్ని ఎగ్జిబిషన్ నిర్వాకులు రేకు లతో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఎటు వెళ్లకుండా దిగ్బంధనం చేశారు. ఎగ్జిబిషన్ నిర్వహించుకోవడానికి మేఘన డ్రింకింగ్ యాజమాని అభిమన్యు ఎగ్జిబిషన్ నిర్వహించుకోవడానికి తమకు లీజుకు ఇచ్చాడని, దీంతో ఎగ్జిబిషన్ ప్రదర్శనకు సంబంధించిన సామాగ్రిని దిగుమతి చేసుకున్నామని, మాంటిసోరి పాఠశాల ప్రధాన ప్రవేశ మార్గం వెనుక వైపుమార్గాన్ని చుట్టూ రేకులతో ప్రహారీ గోడ మాదిరిగా నిర్మించుకున్నామని తెలిపారు. ఎగ్జిబిషన్ ప్రదర్శనకు సంబంధించి మునిసిపల్ నుండి అనుమతి తీసుకున్నారా అని అడిగినప్పుడు మున్సిపల్ అధికారులు అనుమతి ఇవ్వలేదని ఎగ్జిబిషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ విషయమే అక్కడే ఉన్న మేఘన డ్రింకింగ్ వాటర్ యాజమాని అభిమన్యుడిని వివరాలు అడిగేందుకు అక్షర కలం ప్రతినిధి సంప్రదించగా తమ స్థలంలో ఎగ్జిబిషన్ నిర్వహణకు లీజ్ కి ఇచ్చామని, కొద్దిగా ప్రవేశ మార్గాన్ని కొద్దిగా వదిలి తమ పనులు చేసుకోవాల్సిందిగా తెలిపామని ఆయన అన్నారు. ఈ స్థలంలో అన్ని హక్కులు గల తమకు ఎగ్జిబిషన్ ప్రదర్శనకు సంబంధించి అనుమతి కోసం మున్సిపల్ అధికారులను సంప్రదించగా అనుమతిని ఇవ్వకుండా మాంటిస్సోరి పాఠశాల యాజమాన్యంలో ఒకరు అభ్యంతరం తెలిపినట్టుగా తమ దృష్టికి వచ్చిందని దీంతో తమకు ఎగ్జిబిషన్ ప్రదర్శనకు అనుమతి ఇవ్వలేదని స్థల యాజమాన్యంలో ఒకరిగా ఉన్న అభిమన్యు పేర్కొన్నారు.
మాంటిసోరి పాఠశాల యాజమాన్యంలో ఒకరిగా ఉన్న డాక్టర్ సుధాకర్ను వివరణ కోరగా తమకు ఆ స్థలానికి సంబంధం లేదని ఎగ్జిబిషన్ ప్రదర్శనకు అనుమతి ఇవ్వకుండా మున్సిపల్ అధికారులకు ప్రజాప్రతినిధులకు తాము అభ్యంతరం చెప్పలేదని ఫిర్యాదు చేయలేదని డాక్టర్ సుధాకర్ తెలిపారు.
విద్యార్థులను తీసుకెళ్లే తల్లిదండ్రులకు పలు ఇబ్బందులకు గురైన వైనం.ద్విచక్ర వాహనంపై విద్యార్థులను తీసుకెళ్లే తల్లిదండ్రులు, ఆటోలో తీసుకెళ్లే ఆటో వాహనదారులు మాట్లాడుతూ పాఠశాల నడుస్తున్న క్రమంలో పాఠశాల ఆవరణలో చుట్టూ రేకులతో పాఠశాల నుండి ఎవరు బయటకి వెళ్లకుండా దిబ్బందనం చేయడం సరికాదని వాహన చోదకులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. మాంటిసోరి పాఠశాలకు సెలవులు ఇచ్చాక ఎగ్జిబిషన్ ప్రదర్శనను నిర్వహించుకుంటే బాగుండేదని తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఒకవైపు గ్యాస్ గోదాం, మరొకవైపు ఎగ్జిబిషన్ ప్రదర్శన నిర్వహిస్తే ఎగ్జిబిషన్ ప్రదర్శనలో పెద్దపెద్ద విద్యుత్ ఇన్వర్టర్లను మోటార్ల ను వాడటం ద్వారా షార్ట్ సర్ క్యూట్ అయి పక్కనే ఉన్న గ్యాస్ గోదాం ద్వారా పెద్ద విస్ఫోటనం జరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సిపిఐ సీనియర్ నాయకులు రఘుపతి 15వ వార్డు కౌన్సిలర్ సోనీ సుదర్శన్ కోరి తల్లిదండ్రుల తరఫున పేర్కొన్నారు. మాజీ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి బ్రదర్స్ ఎగ్జిబిషన్ నిర్వాహకులు నిర్మించిన రేకులను తొలగింప ప్రయత్నం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల సెలవులకుఇంకా 15 రోజులు మిగిలి ఉందని ఈ క్రమంలో పిల్లలకు ఎగ్జామ్స్ జరిగే నేపథ్యంలో ఎగ్జిబిషన్ నిర్వహిస్తే విద్యార్థుల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది నెలకొనే పరిస్థితిఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. మాంటిసోరి పాఠశాల సెలవులు ఇచ్చేంతవరకు ఎగ్జిబిషన్ ప్రదర్శనకు అనుమతి ఇవ్వకుండా చుట్టూ కట్టిన రేకులను తొలగింపజేసి విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందులు కలక్కుండా చూడాలని వారు కోరారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు ఆటో వాహనాలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మాంటిసోరి పాఠశాల తల్లిదండ్రులు మున్సిపల్ చైర్ పర్సన్ కు, కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

## 129 మందికి కోటి 29 లక్షల,15వేల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనుకయ్య




**ఇల్లందు న్యూస్ :-** మొన్న బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆదుకునే నిమిత్తం తక్షణ వైద్య నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా( సిఎంఆర్ఎఫ్) 103 మందికి సుమారు 34 లక్షల చెక్కులను అందించగా నేడు గురువారం ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వన మేనమామ కట్నంగా షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 129 మంది నిరుపేద కుటుంబ లబ్ధిదారులకు కోటి 29 లక్షల 14వేల ,964 రూపాయల చెక్కులను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని ఇది మహిళా ప్రభుత్వమని ప్రజలు ఆశీర్వదించి అధికారంలోకి తీసుకువచ్చిన ప్రజలకు మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిందని రానున్న కాలంలో ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు మరిన్ని పథకాలను అమలు చేయబోతున్నామని ఆయన తెలిపారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల విషయంలో రాజీ పడకుండా నిరుపేదల అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసామని, చాలామంది గృహప్రవేశాలు సైతం చేసుకున్నారని మిగిలిన వారు త్వరితగతిన ఇళ్లను పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలని కోరారు. మహిళల కోసం ఈ ప్రభుత్వం ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, ప్రతి నిరుపేద ఇంటిలో రెండు వందల విద్యుత్ యూనిట్లను ఉచితంగా అందించిందని ఆయన తెలిపారు. నూతన రేషన్ కార్డుల మంజూరి, ఐదు లక్షల వరకు ఉన్న ఆరోగ్యశ్రీని 10 లక్షల వరకు పెంచి పేద ప్రజలకు మేలైన వైద్యాన్ని అందించేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అర్హులైన పేదలకు ఇల్లందు నియోజకవర్గంలో మరో నాలుగు వేల ఐదు వందల ఇండ్లను మంజూరు చేయనున్నామని ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్క నిరుపేదలు, సంక్షేమ హాస్టల్లో ఉండే విద్యార్థులు ఉచితంగా సన్నబియ్యం తినాలని రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, ఇల్లందు మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, ఇల్లందు మునిసిపల్ వైస్ చైర్మన్ పెండాల రాజు, ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కొరి, సీనియర్ కాంగ్రెస్ పట్టణ నాయకులు బోళ్ల సూర్యం, మడుగు సాంబమూర్తి, దళిత రత్న మేకల శ్యామ్,ఇల్లందు ఎమ్మార్వో సూర్యనారాయణ, ఆర్ఐ ముత్తయ్య, 24 వార్డుల వార్డు కౌన్సి లర్లు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిరాకిల్ ట్రీగా పిలవబడే మునగ చెట్టు.. వీటి ఆకులతో ఉన్నో లాభాలు..



మునగ చెట్టును వైద్య పరిభాషలో మిరాకిల్ ట్రీ అని పిలుస్తారు. అంటే అదృష్టాలను తెచ్చి పెట్టే చెట్టు అన్నమాట. పేరుకు తగినట్లుగానే ఈ చెట్టు ఆరోగ్యం రూపంలో అదృష్టాన్ని ఇస్తుంది. మునగాకుల్లో అత్యంత శక్తివంతమైన పోషకాలు నిండి ఉంటాయి. అనేక ఆరోగ్య ప్రయోజనాల కారణంగా ఇవి విస్తృతంగా గుర్తింపు పొందాయి. వీటిలో విటమిన్ ఎ, సి, ఇ సమృద్ధిగా ఉండగా, మునగాకులోని విటమిన్ సి పరిమాణం నారింజ పండ్ల కంటే ఎక్కువగా, కాల్షియం పాల కంటే ఎక్కువగా ఉండటం ప్రత్యేకత. అందువల్ల ఇవి రోజువారీ ఆహారంలో చేర్చుకోవడానికి అత్యుత్తమ ఎంపికగా నిలుస్తాయి. పోషకాలతో నిండిన ఈ ఆకులు నిజంగా ఆహారంలో పెద్ద మార్పు తీసుకువచ్చే సామర్థ్యం కలిగి ఉన్నాయి. అంతేకాకుండా మునగాకు ఐరన్, ప్రోటీన్‌కు కూడా గొప్ప వనరుగా ఉండటం వల్ల భోజనంలో తప్పనిసరిగా ఉండాల్సిన పదార్థంగా మారింది.గుండె ఆరోగ్యానికి..పోషక విలువలతోపాటు ఇవి గుండె ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయని చాలా మందికి తెలియదు. రోజువారీ జీవితంలో మునగాకును చేర్చుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని అనేక మార్గాల్లో మెరుగుపరచుకోవచ్చు. మునగాకు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యంగా కొలెస్ట్రాల్ నియంత్రణలో సహాయపడుతుంది. పరిశోధనలు సూచిస్తున్నట్లుగా మునగాకు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో దోహదపడుతుంది. వీటిలో ఉన్న అధిక ఫైబర్, ప్లాంట్ స్టెరాల్స్ (ఫైటోస్టెరాల్స్) జీర్ణవ్యవస్థలో కొలెస్ట్రాల్‌ను బంధించి బయటకు పంపడంలో సహాయపడతాయి. దీని వల్ల ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్, ట్రైగ్లిసరైడ్ స్థాయిలు తగ్గే అవకాశాలు ఉంటాయి. రక్తపోటు నియంత్రణలో కూడా మునగాకు కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో ఉన్న పొటాషియం, మెగ్నీషియం రక్తనాళాలను సడలించి సోడియం స్థాయిలను సమతుల్యం చేయడం ద్వారా హైపర్‌టెన్షన్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. అదనంగా క్వెర్సెటిన్, నియాజిమిసిన్ వంటి బయో యాక్టివ్ పదార్థాలు సహజ వాసోడైలేటర్లుగా పనిచేసి గుండెపై ఒత్తిడిని తగ్గిస్తాయి.
అనేక యాంటీ ఆక్సిడెంట్లు..మునగాకు యాంటీ ఆక్సిడెంట్లకు గొప్ప వనరు. ఇందులో 46 రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. వీటిలో విటమిన్ సి, బీటా కెరోటిన్ ముఖ్యమైనవి. ఇవి ఫ్రీ రాడికల్స్‌ను నిరోధించి ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తాయి. ఆక్సిడేటివ్ స్ట్రెస్ గుండె కణజాలాన్ని దెబ్బతీసి గుండె వ్యాధులకు దారితీస్తుంది. కాబట్టి ఈ యాంటీ ఆక్సిడెంట్లు గుండెను రక్షించడంలో కీలకంగా పనిచేస్తాయి. రక్తంలో చక్కెర నియంత్రణలో కూడా మునగాకు ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యంగా మధుమేహంతో బాధపడేవారికి ఇది సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడం గుండె ఆరోగ్యానికి ముఖ్యమైనది. నియంత్రణలో లేని మధుమేహం గుండె సంబంధిత సమస్యలకు కారణమవుతుంది. మునగాకు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. దీర్ఘకాలిక ఇన్‌ఫ్లమేషన్ గుండె సంబంధిత వ్యాధులకు ప్రధాన కారణం. మునగాకులోని సమ్మేళనాలు ఈ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది అనేక ఆరోగ్య సమస్యలను, ముఖ్యంగా గుండె వ్యాధులను నివారించడంలో ఉపయోగపడుతుంది.ఎన్నో రకాలుగా తీసుకోవచ్చు..
మునగాకును రోజువారీ ఆహారంలో చేర్చుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయి. తాజా లేదా పొడి మునగాకును స్మూతీలలో కలిపి తీసుకోవచ్చు. అరటిపండ్లు లేదా బెర్రీలతో కలిపితే రుచికరంగా ఉంటుంది. సూపులు, కూరలు లేదా స్టిర్-ఫ్రై వంటకాలలో చివర్లో కలిపితే పోషకాలు నిల్వ ఉంటాయి. సలాడ్‌లలో కూడా మునగాకు జోడించవచ్చు. ఎండబెట్టిన మునగాకుతో టీ తయారు చేసుకుని తాగవచ్చు. తాజా మునగాకు దొరకని పరిస్థితుల్లో పొడి లేదా క్యాప్సూల్ రూపంలో కూడా తీసుకోవచ్చు. అయితే నాణ్యమైన ఉత్పత్తులను మాత్రమే ఎంచుకోవాలి. అలాగే వైద్యుల సలహా తీసుకోవడం అవసరం. అదనంగా మునగాకును పిండి ముద్దలో కలిపి చపాతీలు లేదా పరాటాలు తయారు చేయవచ్చు. మునగాకును రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం గుండె ఆరోగ్యంతోపాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అయితే ఇప్పటికే రక్తపోటు లేదా మధుమేహానికి మందులు తీసుకుంటున్న వారు, మునగాకును వినియోగించే ముందు వైద్యులను సంప్రదించాలి. ఎందుకంటే ఇది మందుల ప్రభావాన్ని పెంచి చక్కెర లేదా రక్తపోటు స్థాయిలను అధికంగా తగ్గించే ప్రమాదం ఉంది.

# అజ్మీర నందిని అరవింద్ కుమార్తె చాముండేశ్వరి ఉయ్యాలలో వేసిన సందర్భంగా

**పాల్గొన్న ముఖ్య నాయకులు బంధుమిత్రులు లావుడియా పల్లవి రాజు నాయక్**



హనుమకొండ జిల్లా ఏప్రిల్ 9 మహతి న్యూస్ ప్రతినిధి :- హనుమకొండ జిల్లా గోపాలపురం విలేజ్ లో ఈరోజు లావుడియా సరిత గణపతి కుమార్తె అల్లుడు అజ్మీర నందిని అరవింద్ కుమార్తె చాముండేశ్వరి నీ ఉయ్యాలలో వేసిన సందర్భంగా పాల్గొన్న ముఖ్య నాయకులు బంధుమిత్రులు లావుడియా జ్యోతి బాలు నాయక్, దాసు నాయక్, భారతీ ధరమ్ సింగ్, అజ్మేరా ఆనందా దేవి రవి నాయక్, హాట్కర్ రజిత రాజన్న, లావుడియా వనిత గోవర్ధన్, విజయ హేమనాయక్, పల్లవి రాజు నాయక్, సరిత గణపతి, సునీత సునీల్, కవిత జైపాల్, రేణుక, భూమిక రాజేష్, దుర్గి బాయ్, శారదా దశరథ్, శకుంతల చందు నాయక్, మేనమామలు కళ్యాణ్, పృధ్వి, సురేష్, విగ్నేష్, శ్రీవిద్య, శ్రీకాంత్, జీవన శ్రీ, రాజేష్,వెంకటేష్,అనిల్, అభినందన్ రాజ్, శారద, మొదలైన



బంధుమిత్రులు పాల్గొని చాముండేశ్వరి కి ఉయ్యాలలో వేసి ఉయ్యాల ఊపి పాట పాడి ఆశీర్వాదాలు ఇచ్చిన బంధుమిత్రులు...

# తమిళనాడులో 14.59లక్షల మంది కొత్త ఓటర్లు



చెన్నై: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5కోట్ల 73లక్షల 43వేల 291 మంది ఓటర్లు తమ హక్కు వినియోగించుకోనున్నారు. కాగా, రాష్ట్రంలో గత 2024 లోక్‌సభ ఎన్నికల అనంతరం కొత్త ఓటర్ల సంఖ్య 34 శాతానికి పెరిగి ప్రస్తుతం 14.59లక్షల మంది తొలిసారిగా ఓటేయ్యను న్నారు. ఒకే విడతగా పోలింగ్ నిర్వహిం చేందుకు ఈసీ అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసింది. రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పూర్తిచేసిన అనంతరం 5.65కో ట్ల మంది ఓటర్లతో జాబితా విడుదలైంది. ఆ తర్వాత తొలగించిన ఓటర్లలో మళ్లీ రీ వెరిఫి కేషన్ కోసం నమోదు చేసుకున్న 6.36లక్షల మందితో కలిపి మొత్తం 5.73కోట్ల మంది ఓట్లర్ల జాబితాను సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అర్చనా పట్నాయక్ విడుదల చేశారు. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలోని 234 నియోజకవర్గాల్లో 18 నుంచి 19యేళ్ల నిండిన కొత్త ఓటర్ల సంఖ్య గత లోక్‌సభ ఎన్నికల కంటే సుమారు 33.6 శాతానికి పెరిగినట్లు ప్రకటించారు. సర్ చర్యల వల్ల ఓటర్ల సంఖ్య ప్రస్తుతం 5.73కోట్లకు తగ్గినప్పటికీ కొత్త ఓటర్ల సంఖ్య 1.8 శాతం నుండి 2.5శాతానికి పెరిగింది. మొత్తం ఓటు హక్కు కలిగిన 5,73,43,291 మందిలో మహిళలు 2,93,04,905, పురుషు లు 2,80,30,658 కాగా, ఇతరులు 7,728 మంది ఉన్నారు.

# అస్సాం, కేరళ, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో భారీగా పోలింగ్..



అస్సాం :కేరళ , పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ భారీగా నమోదవుతోంది. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు బారుల ుతీరి తమ ఓటు హక్కును వినియోగిం చుకుం టున్నారు. మధ్యాహ్నం 3 గంట వరకు అస్సాంలో 75.91 శాతం, కేరళలో 62.71 శాతం, పుదుచ్చేరిలో 72.40 శాతం పోలింగ్ నమోదైంది. కేరళలో అయితే మొత్తం 2.71 కోట్ల మంది ఓటర్లలో ఏకంగా 62.71 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగి ంచుకోవడం గమనార్హం.దాంతో ఈసారి కేరళలో పోలింగ్ శాతం సరికొత్త రికార్డులు సృష్టించే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. ఈ నేపథ్యంలో తుది ఓటింగ్ శాతం '80%' మార్కును దాటు తుందా.. లేదా..? అనే విషయంలో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఎందుకంటే 1987 తర్వాత కేరళలో పోలింగ్ ఎన్నడూ 80 శాతం దాటలేదు. ఈ క్రమంలో కేరళ ఎన్నికల ప్రధాన అధికారి రతన్ యు ఖేల్కర్ ఈసారి 85 శాతం పోలింగ్‌ను లక్ష్యంగా నిర్దేశించారు. అయితే 1960లో నమోదైన 85 శాతం పోలింగే ఇప్పటివరకు ఆ రాష్ట్రంలో ఆల్ టైమ్ రికార్డుగా ఉన్నది.గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఓటింగ్ సరళిలో స్పష్టమైన పెరుగుదల కనిపి స్తోంది. పినరయి విజయన్ తొలిసారి అధికార ంలోకి వచ్చిన 2016 ఎన్నికల్లో 77 శాతం, ఆయన రెండోసారి గెలిచిన 2021లో 75 శాతం పోలింగ్ నమోదైంది. అయితే ఈసారి ఉదయం నుంచే పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్ద సంఖ్యలో బారులుతీరారు. సాధారణంగా కేరళలో పోలింగ్ శాతం పెరిగితే ఫలితాలు అనూ హ్యంగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తారు. ఈ నేపథ్యంలో పెరిగిన ఓటింగ్ శాతం ఎవరికి లాభిస్తుందనే దానిపై ప్రధాన పార్టీల్లో టెన్షన్ మొదలైంది. ఓటర్లలో పెరిగిన చైతన్యం, హోరాహోరీగా సాగిన ప్రచారమే ఈ భారీ ఓటింగ్‌కు కారణంగా తెలుస్తోంది.

# అక్కడ బూతులు మాట్లాడితే ఫైన్ లేదా శిక్ష- తిట్లే లేని తొలి గ్రామంగా గుర్తింపు

మధ్యప్రదేశ్: గ్రామం అంటే అందరూ కలిసి ఉండటమే కాదు అప్పుడప్పుడు చిన్న చిన్న వివాదాలు వంటివి కూడా జరుగుతుంటాయి. ఆ చిన్న వివాదాలకు బూతులు తోడైతే ఆ గొడవ పెద్దది అవుతుంది. కొన్ని సందర్భాల్లో అసభ్య పదజాలంతో కూడా గొడవలు పడుతుంటారు. కానీ ఇందుకు భిన్నంగా మధ్యప్రదేశ్‌లోని ఓ గ్రామం ఉంది. అక్కడ ప్రజలు అసలు బూతులే మాట్లాడారంట. ఒకవేళ ఎవరైనా బూతులు మాట్లాడితే వెంటనే జరిమానా లేదా శిక్షను విధిస్తారు. ఈ ప్రత్యేకతతో ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తో ంది.మధ్యప్రదేశ్‌లోని బురహాపుర్ జిల్లా బోర్‌సర్ రాష్ట్రంలోనే తొలి బూతు పదాల రహిత గ్రామంగా గుర్తింపు పొందింది. జిల్లా కేంద్రానికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామంలో సుమారు 6 వేల మంది జనాభా నివసిస్తున్నారు. ఇక్కడ ఎవరైనా బూతులు మాట్లాడితే వెంటనే జరిమానా విధించడం ప్రత్యేకతగా నిలిచింది. గ్రామంలో ఎవరైనా బూతులు రూ.500 జరిమానా విధిస్తారు. లేకపోతే ఒక గంటపాటు గ్రామంలో శుభ్రతకు సంబంధించిన పనులు చేయాల్సి ఉంటుంది. ఈ నియమం ధనిక, పేద తేడా లేకుండా అందరికీ వర్తించేలా అమలు చేస్తున్నారు.గ్రామ




సర్పంచ్ అంతర్‌సింగ్, ఉపసర్పంచ్ వినోద్ శిందే, అలాగే నటుడు అశ్విన్ పాటిల్ కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో సంస్కారాలను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందుకోసం గ్రామంలోని ప్రతి వార్డులో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఈ నియమాలను పర్యవేక్షిస్తున్నారు. అంతేకాకుండా నిబంధనలు కచ్చితంగా పాటించేలా చూస్తున్నారు. గ్రామమంతా పోస్టర్లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.ఫ్రీ వైఫై, లైబ్రరీతో జ్ఞాన విస్తరణకేవలం బోర్‌సర్ బూతులు రహిత గ్రామంగానే కాదు, అభివృద్ధి వైపూ కూడా అడుగులు వేస్తోంది. పిల్లల నుంచి యువత వరకు అందరికీ ఉపయోగపడేలా గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు చేశారు. అందులో ధార్మిక గ్రంథాలు, సాధారణ జ్ఞానం పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. అలాగే గ్రామంలో నాలుగు ప్రదేశాల్లో ఫ్రీ వైఫై ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరికి ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం కల్పించారు.హరిత గ్రామంగా మార్చాలనే లక్ష్యంగా కూడా పెట్టుకున్నారు. అందుకోసం ప్రతి ఇంటికి పచ్చదనం అనే కార్యక్రమం కింద గ్రామస్తులకు మొక్కలను పంపిణీ చేస్తున్నారు. అలాగే గ్రామంలో సేవాభావ కేంద్రం ప్రారంభించారు. దాతలు అందించిన వస్తువులను అవసరమైన వారికి అందిస్తున్నారు. మత, జాతి భేదం లేకుండా అందరూ ఈ సేవలను వినియోగించుకోవచ్చు. ముంబయి నుంచి స్వదేశానికి తిరిగి వచ్చాక గ్రామస్థులు గొడవలు పడటం చూశానని నటుడు అశ్విన్ పాటిల్ అన్నారు. '10 సంవత్సరాలు ముంబయిలో ఉన్నా. ఆ తర్వాత స్వగ్రామానికి వచ్చినప్పుడు చిన్న చిన్న గొడవలు కూడా పెద్ద వివాదాలుగా మారడాన్ని చూశాం. వివాదాలను కారణం ఆ తిట్లే అని గుర్తించా. అప్పుడే నేను గ్రామ స్వరంచ్ అంతర్‌సింగ్, ఉపస్వరంచ్ వినోద్ శిందేతో సంప్రదించా. వారు ఒక సమావేశం ఏర్పాటు చేసి, అందరి సమక్షంలో ఒక నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో ఎవరూ అసభ్య పదజాలం వాడకూడదని ఉత్తర్వు జారీ చేశారు. అన్నిచోట్లా పోస్టర్లు పెట్టారు' అని అశ్విన్ పాటిల్ పేర్కొన్నారు.గ్రామాభివృద్ధి కోసం అశ్విన్ పాటిల్ అనేక సూచనలు చేశారని ఉప సర్పంచ్ వినోద్ శిందే అన్నారు. యువతకు ఫ్రీ ఇంటర్నెట్ అందిస్తున్నారని, గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. అలాగే పిల్లల కోసం లైబ్రరీ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా మారిందని తెలిపారు.

# 'సీట్లు పెంచకుండా మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి'



చెన్నై: లోక్‌సభలో సీట్ల సంఖ్యను పెంచడానికి ప్రతిపా దించిన డీలిమిటేషన్ ప్రక్రియను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా ఖండించారు. దీనిని అధికార పునర్నిర్మాణంగా అభివర్ణించిన ఆయన, నారీ శక్తి వందన అధిని యంపైనా స్పందించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు కోసం 2011 జనాబ ా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే, ఉత్తర భారత రాష్ట్రాల సీట్లు దాదాపు రెట్టింపు అవుతాయని ఆరోపించారు. అయితే, అదే సమయంలో లోక్‌సభలో దక్షిణ భారత రాష్ట్రాల వాటా సుమారు 24 శాతంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్‌కు డీఎంకే వ్యతిరేకం కాదని, అయితే సభలో సీట్లను పెంచకుండా ఈ చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు."ఇది సంస్కరణ కాదు, అధికారాన్ని పునర్నిర్మించడమే. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్?డీఏ ప్రభుత్వం పార్లమెంటు పునాదులను క్రమపద్ధతిలో నాశనం చేస్తోంది. చర్చలకు, జవాబుదారీ తనానికి ఒక చైతన్యవంతమైన వేదికగా ఉండా ల్సిన పార్లమెంటు, తమ ప్రజల తరపున మాటా ్డటానికి సభ్యులకు కనీసం సరైన సమయం కూడా లభించడంలేదు. సీట్లను పెంచాలన్న ఈ ప్రతిపాదన 'కనిష్ఠ ప్రభుత్వం- గరిష్ఠ పాలన' అనే వారి సొంత నినాదానికి పూర్తిగా విరుద్ధం. ఇది కేవలం ఖర్చును పెంచి, పన్ను చెల్లింపుదా ులపై భారం మోపి, పార్లమెంటరీ పనితీరు నాణ్యతను నీరుగారుస్తుంది. భారతదేశాన్ని రాష్ట్రాల యూనియన్‌గా నిర్వచించే రాజ్యాంగ ంలోని ఆర్టికల్ 1 స్ఫూర్తికి కూడా ఇది విరుద్ధం. రాష్ట్రాల గొంతులను నొక్కడం, అర్థవంతమైన సంప్రదింపులను దాటవేయడం ప్రజాస్వామ్యం కాదు. ఇది భారతదేశ సమాఖ్య స్వభావాన్ని దెబ్బతీస్తోంది."--నరేంద్ర మోదీ, ప్రధానమం త్రిజనాభా సాధించిన రాష్ట్రాలకు శిక్షగా ఈ నియోజక వర్గాల పునర్విభజన ప్రక్రియను అభివర్ణించారు ముఖ్యమంత్రి స్టాలిన్. "ఈ ప్రక్రియ భారతీయ జనతా పార్టీ ఆధిపత్యం ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు అనుకూలంగా మారుస్తుంది. అదే సమయంలో దక్షిణ భారతదేశ గొంతును అణచివేస్తుంది. సీనియర్ నాయకుడు, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెప్పినట్లుగా ఇది తటస్థ ప్రక్రియ కాదు. ఇది ఒక పథకం ప్రకారం జరుగుతున్న రాజకీయ పునర్? నిర్మాణం. దీనివల్ల ఉత్తరాది రాష్ట్రాలు దాదాపు రెట్టింపు ప్రయోజనం పొందనున్నాయి. అయితే, దక్షిణాది వాటా మాత్రం సుమారు 24 శాతం వద్ద నిలిచిపోయింది. జనాభా నియంత్రణలో విజయం సాధించినందుకు తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ వంటి రాష్ట్రాలను ఇది శిక్షించడం తప్ప మరేమీ కాదు. సిద్ధరామయ్య, పినరయి విజయన్, రేవంత్ రెడ్డితో సహా దక్షిణాది ముఖ్యమంత్రులు ఇది సమాఖ్యవాదాన్ని వక్రీకరించి, కొన్ని ప్రాంతాల్లో అధికారాన్ని కేంద్రీకరిస్తుందని హెచ్చరించారు." అని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు.నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణ తీసుకురావడాన్ని స్టాలిన్ ప్రశ్నించారు. ఇది కేవలం ఎన్నికల లబ్ధి కోసం చేస్తున్న రాజకీయ ఎత్తుగడ అని ఆరోపించారు. "ఈ సమయం తీవ్రమైన అనుమానాలను రేకెత్తిస్తోంది. రాష్ట్ర ఎన్నికల మధ్యలో తీవ్ర ప్రభావం చూపే నిర్ణయాన్ని ఎందుకు ముందుకు తీసుకువచ్చారు 2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందు మహిళా ఓటర్లను ప్రభావితం చేయడానికి గతంలో చేసిన ప్రయత్నాల మాదిరిగానే, ఇప్పుడు కూడా ఇది మరో రాజకీయ ఎత్తుగడని నిస్సందేహంగా చెబుతున్నాను. మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను మేము గట్టిగా సమర్థిస్తున్నాం. దీనికి మేము సంపూర్ణ మద్దతు ఇస్తాం. కానీ సీట్లను పెంచకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించిన రాష్ట్రాలను శిక్షించకుండా దీనిని అమలు చేయాలి. మీ ఉద్దేశం నిజాయితీగా ఉంటే దీనిని అమలు చేయడానికిఅడ్డురాదు." అని స్టాలిన్? అన్నారు.

# బారామతి బైపోల్స్.. తప్పుకున్న కాంగ్రెస్.. సునేత్ర పవార్ ఏకగ్రీవం !



ముంబై: మహారాష్ట్రలోని బారామతి నియోజకవర్గానికి జరగాల్సిన బైపోల్ ఎన్నికల నుంచి కాంగ్రెస్ పార్టీ తప్పుకున్నది. దీంతో ఎన్సీపీ నేత, డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల ఎన్సీపీ నేత అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిదే. ఈ నేపథ్యంలో బారామతిలో ఏప్రిల్ 23వ తేదీన ఉప ఎన్నిక జరగాల్సి ఉంది. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తప్పుకోవడంతో.. సునేత్ర పవార్ ఎన్నిక ఏకగ్రీవం కానున్నది. పోటీ నుంచి తప్పుకోవాలని ఎన్సీపీ నేతలు శరద్ పవార్, సుప్రీయా సూలే.. కాంగ్రెస్ పార్టీని వేడుకున్నారు. జనవరిలో జరిగిన విమాన ప్రమాదంలో సునేత్ర పవార్ భర్త అజిత్ పవార్ ప్రాణాలు కోల్పోయారు. నెల రోజుల తర్వాత డిప్యూటీ సీఎంగా సునేత్ర పవార్ బాధ్యతలు స్వీకరించారు. పవార్ కుటుంబానికి బారామతి సీటు కంచుకోట. 1991 నుంచి అజిత్ పవార్ ఆ స్థానం నుంచి విజయం సాధించారు. అంతకన్నా ముందు బారామతి సీటు నుంచి శరద్ పవార్ ప్రాతినిధ్యం వహించారు.బారామతి ఎంపీగా ప్రస్తుతం సుప్రియా సూలే కొనసాగుతున్నారు. బైపోల్స్ నామినేషన్‌కు గురువారమే చివరి రోజు. అయితే బారామతి నుంచి తమ పార్టీ అభ్యర్థి అమర్ మోరే పోటీ చేయడం లేదని మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ హర్షవర్ధన్ సప్కాల్ తెలిపారు.

# నౌకల్లోనే ఉండండి, బయటికి రావద్దు



హర్మూజ్ జలసంధి లో చిక్కుకుపోయిన భారత నావికులకు కేంద్రం అత్యవసర అడ్వయిజరీ జారీచేసింది. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా నౌకల నుంచి బయటకు రావద్దని సూచించింది. ఈ మేరకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (఑+ూ) ఒక ప్రకటన విడుదలచేసింది. భద్రతాకారణాల దృష్ట్యా ఇరాన్ దాని పరిసర జలాల్లో చిక్కుకుపోయిన భారత నావికులు సున్నితమైన ప్రదేశాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నది. అవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని సూచించింది.ఎప్పటికప్పుడు భారత రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని కోరింది. నౌకలలో ఉన్న నావికులు వాటిలోనే ఉండాలని పేర్కొన్నది. అప్రమత్తంగా ఉంటూ.. అధికారులు జారీచేసే సూచనలను పాటించాలని కోరింది. కంపెనీ ప్రతినిధులు, అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఉండాలని సూచించింది. దాదాపు 40 రోజుల భీకర దాడుల తర్వాత ఇరాన్‌-అమెరికా మధ్య రెండు రోజుల క్రితం రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయినప్పటికీ పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తొలగిపోలేదు.

# నారీశక్తిని బలోపేతం చేద్దాం: మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీ

న్యూ ఢిల్లీ :నారీశక్తిని బలోపేతం చేద్దాం అంటూ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం ఒక బ్లాగ్ చేశారు. చట్టసభ ల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తెచ్చేందుకు ఉద్దేశించిన బిల్లు ఆమోదానికి ఏప్రిల్ 16 నుంచి చారిత్రక పార్లమెంటు సెషన్ జరగబోతోందని ఆయన తెలిపారు. మూడు రోజుల పాటు (ఏప్రిల్ 18 వరకు) ఈ సెషన్ వేదికగా చేయనున్న శాసనపరమైన ప్రక్రియల గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నారీశక్తి వందన్ అధినియం (106వ రాజ్యాంగ సవరణ చట్టం - 2023) కోట్లాది భారతీయ వనితల



ఆకాంక్షలకు ప్రతిరూపమని మోదీ అభివర్ణించారు. మహిళలు పురోగమిస్తేనే సమాజం పురోగమిస్తుందనే భారతీయ నాగరి కతా స్ఫూర్తికి ఎప్పటినుంచో మార్గదర్శకంగా ఉన్న ఒక సూత్రానికి ఈ చట్టం ప్రతీకగా నిలుస్తుందన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం, పార్టీలు, వ్యక్తులకు అతీతంగా ఐక్యతా భావనతో, సహకారాన్ని అందిం చాలని ప్రధానమంత్రి పిలుపు నిచ్చారు. నారీశక్తి బలోపేతానికి ఈ చట్టం అమలు అత్యవసరమని ఆయన చెప్పారు. దేశ ప్రయోజ నాలు, భావితరాల బంగారు భవిష్యత్, ప్రజాస్వామిక - రాజ్యాంగ విలువల బలోపేతం కోసం మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం అవసరమన్నారు. దేశ వికాసానికి దోహదపడే నారీశక్తిని బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మోదీ పేర్కొన్నారు. ఒక ప్రజాస్వామిక వ్యవస్థలోని నిజమైన బలం, కాలక్రమేణా పరిణామం చెంది మరింత సమ్మిళితం కాగల దాని సామర్థ్యంలోనే దాగి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.భారత జనాభాలో సగం మంది ఉన్న మహిళలు అందిస్తున్న సేవలు అపారమైనవని, అమూల్య మైనవని ప్రధాని కొనియాడారు. నేడు ప్రతీ రంగంలోనూ భారతీయ మహిళలు అద్భుతమైన విజయాలను సాధిస్తున్నారని తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి స్టార్టప్‌ల దాకా, క్రీడల నుంచి సాయుధ దళాల దాకా, సంగీతం నుంచి కళల దాకా భారతదేశ ప్రగతిలో అగ్రగామిగా నిలుస్తున్నారని మోదీ పేర్కొన్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com